# సత్యపథము

# SATYAPATHAMU

**మచ్చిత్త మద్గత ప్రాణా:**

**బోధయంతి పరస్పరం**

- భగవద్గీత


| | | |
|---|---|---|
| అధ్యాత్మిక | శ్రీకృష్ణ జయంతి సంచిక | సంపుటి 25 |
| త్రైమాసిక పత్రిక | 2020 | సంచిక 3 |

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయము | శ్రీ వి.రామం | 1 |
| సూక్ష్మమైన రాజయోగము | పూజ్య శ్రీరామచంద్రజీ మహారాజ్ | 3 |
| శూన్యములో జీవనము | శ్రీ కే.సి.నారాయణ | 6 |
| Gita | Pujya Sriramchandraji Maharaj | 14 |
| Pranahuti | Pujya Sriramchandraji Maharaj | 22 |
| Expanse of Heart | Pujya Sriramchandraji Maharaj | 24 |
| Discourses on "The Philosophy of Sri Ramchandra's Rajayoga": Lecture 11 | Dr.K.C.Varadachari | 27 |
| Determination | Pujya Sriramchandraji Maharaj | 40 |


| **సంపాదకవర్గము** | **పత్రిక చిరునామా** |
|---|---|
| డా.కె.మాధవ | శ్రీరామచంద్ర చైతన్య స్రవంతి |
| శ్రీ విద్యాధర్ జోషి | లక్ష్మీ ప్లాజా, 5వ అంతస్తు |
| శ్రీ జి.కొండారెడ్డి | షెనాయ్ నర్సింగ్ హోమ్ ప్రక్కన, |
| | ఎంట్రెంచ్మెంట్ రోడ్, ఈస్ట్ మారేడ్ పల్లి, |
| | సికింద్రాబాద్ – 500 026 |


Published by:

**SRI RAMCHANDRA PUBLISHERS**

LAXMI PLAZA, 4TH Floor, Besides Shenoy Nursing Home,
Entrenchment Road, East Marredpally,
SECUNDERABAD-500 026.

# సంపాదకియము

పూజ్య గురుదేవులు బాబూజీ మహారాజ్ గారి ఆదేశాను సారము, శ్రీ కృష్ణుని జయంతి రోజున వారి గౌరవార్థమై మనము సత్సంగము జరుపుకొనెదము. శ్రీ కృష్ణ పరమాత్మ యోగాచార్యులు. వారు రాజయోగములో భక్తియొక్క ప్రాముఖ్యతను తీసుకొని వచ్చారని పూజ్య బాబూజీ మహారాజ్ చెప్పినారు.

పూజ్య గురుదేవులు కూడా తమ సందేశములలో "సత్ తత్త్వమును చేరుకొనుటకు మన సంస్థలోని సాధనా విధానములను ఆచరించిన చాలునని సాధకులు భావించెదరు. దీనికి మించి వారి ఆలోచన పోదు. ప్రాణాహుతి హృదయాంతరములోనికి చొచ్చుకొని పోయి, మన ఆధ్యాత్మిక పురోగతికి మార్గమును సుగమము చేయును అను విషయము విస్మరించలేనిదైనను, దానికి ప్రేమ మరియు భక్తి తోడవనిదే పురోగమనము మందగించును. కానీ దీనిపై తగినంత శ్రద్ధ వహించము. వీటిని అభ్యాసీ తనంత తానుగా ధ్యాన సాధనలతోపాటు పెంపొందించుకొనవలసిన ఆవశ్యకత వున్నది. ఇవి సతతస్మరణ వలన పెంపొందును. ధ్యాన సాధనలు, ప్రేమ మరియు భక్తి, ఈ మూడు కలిగలసినపుడు తన గమ్యమును త్వరితగతిని సులువుగా చేరుకొనగలమని" చెప్పినారు.

దైనందిక జీవితములో మనకు ఒకరిపై ప్రేమ కలిగినపుడు, కాలక్రమములో అది అభిమానముగా పెంపొందును. ఇది ఆధ్యాత్మిక మార్గములో గురువునందు భక్తిగా రూపాంతరము చెందును. సోక్రటీస్ "ఆధ్యాత్మిక సౌరభమునకై మానవుని ఆత్మ పరితపించుటయే ప్రేమ" అని చెప్పినారు. కాని మన ప్రియతమ గురుదేవులు పూజ్య బాబూజీ మహారాజ్ "మన అంతరంగములో సత్ తత్వ ఉదయమే ప్రేమ" అని చెప్పినారు.

ఈ చరాచార సృష్టి మనతో కలిపి, అంతా దైవ ప్రకటితమే అని మనకు విదితమే. కాని దీనినంతటిని ప్రేమించుట మానవ మాత్రులమైన మనకు సాధ్యము కాక పోవచ్చును అని గురుదేవులు గ్రహించి దానికి మనకు తరుణోపాయము చూపినారు. "అందరిని ప్రేమించు ఆయనను ప్రేమించుము. ఆ విధముగా ప్రేమించు ఆయన ద్వారా ప్రతివారు స్వతహాగా ప్రేమించబడుదురని" చెప్పి మన పని సులువు చేసినారు.

అందరినీ ప్రేమించు గురుదేవులపై ప్రేమ మరియు భక్తి పెంపొందించుకొని, వారు అందించిన సాధన పద్ధతులననుసరించుచు, సతతస్మరణ పెంపొందించుకొని, మనందరమూ వారు ఆశించిన గమ్యము చేరవలెనని మనసారా ప్రార్థించుచున్నాను.

- వి.రామం

# 1. సూక్ష్మమైన రాజయోగము

**- పూజ్య శ్రీ రామచంద్రజీ మహారాజ్**

**(25.05.1967న విజయవాడలో ధ్యాన మందిర ప్రారంభ సందర్భముగా ఇచ్చిన సందేశము)**

సత్సంగానికి ఒక మందిరాన్ని నిర్మించి యిచ్చిన డా.వి. పార్థసారధి పట్ల కృతజ్ఞతాభావంతో, నేను ఈ దినం మీతో సంభాషిస్తున్నాను. ఇది అత్యున్నత స్థాయికి చెందిన కార్యమని నా భావన. దీనితో ఆయన ఇంతవరకు చేస్తూయుండిన కృషి చాలా సులువుగా పెంపొందుతుంది.

మన ప్రాచీనులు, సాక్షాత్కార మార్గాలకై, క్రియాశీలక జీవనానికి దూరంగా, తమ సహచరులతోను ఇతరులతోనుగల ప్రాపంచిక బంధాలన్నీ తెగదెంపులుచేసుకొని, అరణ్యాలలో అన్వేషించినారు. సహజమార్గ విధానంలో మనము మన ఇండ్లలో మన చుట్టూ ఆ వాతావరణాన్ని సృష్టించుకొంటాము. ఇందులో మనం చేసేపని; మనల్ని మనం మరింతగా పరతత్వంతో అనుసంధించుకుంటాము. దాని ఫలితంగా వైరాగ్యం మనలో దానికదే ఉపలక్ష్యంగా ఏర్పడుతుంది. ఆ విధంగా మనము వైరాగ్య స్థితిలోనికి, శ్రమలేకుండా, సహజముగా చేరుకుంటాము.

మనకొక ధ్యేయము తప్పనిసరి. దానిని మనం అత్యంత స్వాభావికమైన పద్ధతిలో సాధించ ప్రయత్నించాలి. సాక్షాత్కార ప్రాప్తికి ఎన్నో పద్ధతులు వున్నాయి. కాని ఒక పద్ధతిని ఆచరించుటకు ముందు, ఏది అత్యుత్తమ విధానమని పరిశీలించడం మన ధర్మం. తన జీవిత

మర్మాన్ని పరిష్కరించుకునేందుకు ఏ విధానము సరియైనదనే నిశ్చయము ఆయా వ్యక్తుల నిర్ణయం మీద, పరమాత్మ కృపమీద ఆధారపడి యుంటుంది.

మానవునిలోని భావనాపటిమయే దివ్యత్వానికి అత్యంత సన్నిహితమైనదనే విషయము అంగీకరించబడినది.

మన ఆలోచనవల్లనే మన యీ ప్రస్తుత క్షీణస్థితి కలిగింది. అందువల్ల ఆలోచనల సహాయముతోనే మనము ఉన్నత స్థితులకు పరిణామము చెందగలము. కాబట్టి వాటిని మనము దివ్యత్వాన్ని అనుసరించడానికి వినియోగిస్తే, అది మనలను చివరకు ధ్యేయానికి దగ్గరగచేరుస్తుంది. నీ ధ్యేయము నీ ఎదుట ఉన్నది అంటే నీకు ఉత్సాహము కలిగించి, నీవు మరింత ముందుకు పోగలిగేటట్లు నిన్ను తయారుచేయగల స్వచ్ఛమైన గాలి నీవైపు వీస్తున్నదన్నమాట. తన లక్ష్యము ఎప్పుడు సాధిస్తామా అనే నిర్విరామ మానసిక స్థితి సాధకునకు ఉంటే, ఆ మార్గంలో మొదటి అడుగు వేయగానే తరువాతి స్థితులు వాటికవే అతనిని అనుసరిస్తాయి. అనేక ధ్యేయాలను కలిగి వాటిని సాధించడానికి వివిధ మార్గాలను అనుసరించకుండా ఉండాలంటే వ్యక్తికి ఒకే ధ్యేయం అవసరము. ఫలితాన్ని గురించి యోచించక తన కర్తవ్యాన్ని నెరవేర్చాలనే విషయాన్ని శ్రీకృష్ణపరమాత్మ నొక్కి చెప్పినారు. ఆయన “నిష్కామకర్మ”ను ఎందుకు సూచించినారు? ఎందుకంటే: ఫలితాన్ని గురించి నీవు ఆలోచించినప్పుడు దాని ప్రభావమువలన ధ్యేయమువైపు

కర్తవ్యానికై నిన్ను ప్రోద్బలము చేయవలసిన శక్తి విచ్ఛిన్నమౌతుంది. ఆ విధంగా వ్యక్తిలోని శక్తి వివిధ మార్గాలగుండా ప్రవహించే నదిలోని నీరు వలె వృధా అవుతుంది. కాబట్టి ఒకే ఒక ధ్యేయాన్ని కలిగి, దానిని సాధించడానికి సర్వశక్తులను వినియోగింప ప్రయత్నించాలి. ఫలితాన్ని గురించి ఆలోచింపరాదు. లేకుంటే, నీవు నీ శక్తిని అనేక మార్గాలలో వినియోగించడం వల్ల ఆ శక్తి చాలావరకు నిరర్థకమవుతుంది.

పరతత్వము సూక్ష్మాతిసూక్ష్మమైనది. మనము ఏదోవిధంగా పరతత్వమంత సూక్ష్మంగా మారగలిగితే ఆయనలో మనము ఒకటైనామని అర్థము. సహజమార్గ విధానంలో మనం ప్రారంభం నుండే సూక్ష్మంగా ఎదగడానికి ప్రయత్నిస్తాము. గురువుగారు కూడా దానికొరకే ప్రయత్నిస్తారు. మనము కర్తవ్య నిష్టలో నుండుట వలన అదే మనలను సూక్ష్మస్థితికి తెస్తుంది. మరోచోట నేను చెప్పినట్లు, మనలో యేర్పడిన కృత్రిమతను అదుపుచేసి, దైవిక తత్త్వం కలిగి ఉండడానికి ప్రయత్నిస్తాము. ఈ విధానంలో మన దృష్టి సర్వస్వము సూక్ష్మత వైపునకే మరలింపబడి ఉంటుంది. కాబట్టి "యోగ' రీత్యా మనలో స్థూల్యతను పెంచే వాటిని విడిచిపెట్టేస్తాము. మన ప్రయత్నము ఆ విధంగా కొనసాగి చివరకు స్థూల్యత మనలను వీడిపోవు సమయము వస్తుంది. సూక్ష్మత కూడా తన ఆకర్షణను కోల్పోతుంది. దాని తర్వాత వచ్చేదేది? మనము కోరుకున్నది మనము అన్వేషిస్తున్నది మాత్రమే. మీకందరికీ అట్టి స్థితిగాని స్థితి లభించాలని నా హృదయపూర్వక ప్రార్థన.

* * *

## 2.శూన్యములో జీవనము

- శ్రీ కె.సి.నారాయణ

1. సహోదరులందరికీ నా వందనములు. అభ్యాసీల సహచర్యము ఆనందము కలిగించునని మన గురువుగారు పేర్కొనిరి. ఆయన ఎల్లెడల ఉండెదను అను భావన మన మనస్సుపై ముద్రవేయుటకు ప్రయత్నించినారు. అభ్యాసీల సమూహము ఆయనకు ఆలయము వంటిదని మరియు మన హృదయములను ఆలయములుగా మలచుకొనమని వారు బోధించినారు. గురుదేవుల కార్యముకొరకు అంకితమై ఆయనలో జీవించుటకు దృఢనిశ్చయము తీసుకొనమని ఆయన పిలుపునిచ్చినారు. మనకై మనము జీవించకుండా ఆవిధమైన అంకిత భావముతో జీవించుటలోనే మన జీవితములకు అర్థమున్నది. విశిష్ట మూర్తిమత్వమైన (Special Personality) మన గురుదేవులు మనము సందిగ్ధ స్థితిలో వున్నప్పుడు మనకు మార్గదర్శకము చేయుచున్నారు. శారీరక మరియు మానసికమైన సమస్యలవలన ఆధ్యాత్మికత ప్రభావితము కాదని వారు నొక్కివక్కాణించిరి. వారు చేయుచున్న పని మరింతగా గోచరమగుచున్నది. మనము ముందుకు వేయు ప్రతి అడుగు మన లక్ష్యము స్పష్టము చేయుచున్నది. సరిగా పరిచయము (Introduction) చేయబడి, క్రమము తప్పక సాధన చేయువారికి ప్రాణాహుతి లేదా దైవ ప్రేరణ అనుభూతి కలుగుచున్నది. ప్రాణాహుతి సమయములో మనకు కొన్ని నిముషముల పాటు కలిగిన

తన్మయత్వము మన నిత్యజీవితములోని అన్ని దశలలో ప్రతిబింబింపచేయుటకు మనము ప్రయత్నించుచున్నాము. మన జీవితములో దానిని ముఖ్యమైన భాగముగా చేసుకొనుటకు అభిలషించుచున్నాము. జీవితమునకు సంబంధించి ఏవిధమైన శాస్త్రము లేదు. ఈ జీవితము దైవప్రసాదము. దీనిని దైవమునకే అంకితము చేయుటకు మన జీవన విధానములో అనేక మార్పులు చేసుకొనవలసిన అవసరము కలదు.

2. ప్రాణాహుతి శక్తిని ఇముడ్చుకొను సమయములో మనము కొన్ని విధానములు మార్చుకొని సర్దుబాటు చేసుకొనవలసిన దశలు ఎదురవుతాయి. బాగా సున్నితత్వము గలవారలకు యిది చాలా తీవ్రముగా అనుభూతి చెందెదరు. మనము యిప్పటివరకు కొంత సమయము శూన్యములో వున్నాము. మనము ప్రస్తుతము శూన్యములో ఉన్నామని ఏవిధముగా తెలియును? దాని గుణములు ఏమిటి? మనము చేయు భావోద్వేగ, మానసిక, ఆధ్యాత్మిక మరియు భౌతికమైన పనులు ముగింపు మధ్యలో ఈ స్థితిలో నుండెదము. శూన్యతలో అనుకూల మరియు ప్రతికూల అంశములు కలవు. అనుకూలమైన శూన్యతయే మనము అనుభూతి చెందినాము. మన చేతిలోని పనులను పూర్తిచేయలేకపోవుట లేదా క్రొత్త పనులను మొదలుపెట్టలేక పోవుట ప్రతికూలమైనవి అని మనకు తెలుసును. నాకు తరచుగా వచ్చు కల ఒకటి గుర్తుకు వచ్చుచున్నది. అదేమనగా మేము

ఒక ప్రదేశములో పరిగిడుచుంటిమి. కానీ మా గమ్యస్థానము చేరుకోలేక పోవుచుంటిమి. నా సహాధ్యాయులు చాలామంది అటువంటి కలనే నాతో పంచుకొనిరి.

3. శూన్యత ప్రతికూలమైనది కాదని నా స్వానుభవము నొక్కి చెప్పుచున్నది. మనపై మరియు మన జీవితముపై ఎక్కువ అంచనాలను మరియు అవసరములను మోపనంతవరకు అది తటస్థమైన శక్తి. లేదా అది అతిగా నిరాశపరచి ఆందోళన కలిగించును. అక్కడ చూచుటకు చాలా పరిమితులు మరియు ఖాళీ వున్నట్లనిపించును. ఏది జరిగితే అదే జరుగుతుంది అని వదిలివేసిన అది మన మనస్సుకు శాంతి మరియు ఆరోగ్యము యిచ్చుటకు తోడ్పడును. కానీ మనము వొత్తిడికి లోనైన, మనలను మనము క్షమించుకొని, మనము చేయగలిగినంత చేసినామని తెలుసుకొనవలెను.

4. వైరాగ్యస్థితి గుండా పోవునప్పుడు మనకు యితరులతోనున్న అనేక బంధుత్వములు తెగిన అనుభూతి కలుగును. ఇంతకు మునుపు చాలా దగ్గర అయిన కొన్ని బంధములు దూరమైనట్లు అనిపించును. ఈ బంధములన్నీ తప్పనిసరిగా మంచికోసమే అంతమైనవని కాకపోవచ్చును కానీ, యితరులతో కలియుటకు యిబ్బందికరముగా అనిపించును. రద్దుచేయబడని, వాయిదాబడని లేదా ఆలస్యమవని ప్రణాళికలు వేయుట నాకు కష్టమయ్యేది. అభిప్రాయ బేధములు, ఒకరినొకరు కలవకపోవుట, ఎక్కువ సమయము యితరులతో

గడపకుండా వుండాలనే కోరిక ఎక్కువగా వుండెడిది. దీనికి గల కారణములలో ఒకటి ఏమనగా యితరులకు మనకు మధ్యగల అడ్డుతెర చాలా పలుచనై పోవుటవలన, మనకు సానుభూతి పెరుగుటవలన, యితరులతో లేదా సమూహములో గడుపుటవలన వారి ప్రభావము మనపై పడి మనము నీరసించిపోయెదము. దీని ప్రభావము ఎంతగా వుండెడిదనగా బహిరంగ ప్రదేశములకు గాని, వ్యాపార స్థలములకు గాని వెళ్లవలసి వచ్చినప్పుడు త్వరగా ముగించి బయట పడేవాడను. గత దశాబ్ధకాలముగా నేను వ్యాపార స్థలములకు వెళ్ళుట మానుకొంటిని. నా కుటుంబ సభ్యులే అది చూసుకొనెదరు. దుకాణములోని అనేక వస్తువులు మరియు ఆహార పదార్థముల స్పందనలు మనకు చాలా విరుద్ధముగా నుండును. మన శరీరమునకు మరియు ఆత్మకు విలువైన వాటిని సహజముగా గ్రహించెదము. చాలా సూక్ష్మ గ్రాహ్యత గల వ్యక్తులకు ఉపయోగములేని అకారణమైన వస్తువులు కొనుటకు, వాడుటకు లేదా అటువంటివానివద్ద వుండుటకు చాలా యిబ్బందికరముగా అనిపించును.

5. సూక్ష్మ గ్రాహ్యత గల అనేకమందికి తీవ్రముగా వికటించుట అనుభవములోనికి వచ్చును. దీనికి ముందుగా మనలో చాలామంది అత్యంతసూక్ష్మ గ్రాహ్యత గల వారిగా మారుచున్నారు. లేదా ఇప్పటికే మార్పు చెందారని నేను చెప్పెదను. మన పొరలను చీల్చుకొని మనలోని సున్నితము మరియు హానికరమైన వాటిని ముఖాముఖి ఎదుర్కొనబోవుచున్నాము. మన స్మృతిలో లేని మార్గముల సాంద్రతను

తగ్గించుకొనుచున్నప్పుడు అంతరంగ ఎరుక, క్షమా గుణము, ప్రేమ, విడిచిపెట్టుగుణము, ఆరోగ్యకరమైన ఎంపికలు చేసుకొనుట మొదలైనవి వృద్ధిచెంది తేలికదనము కలుగును. అప్పుడే జన్మించిన చాలామంది శిశువులు ఈ అవరోధములు లేదా పరిధులు లేకుండా జన్మించెదరు. క్రితము జన్మలో ఏవిధముగా జీవించినాము అనునది వారి ఊహలో వుండదు. మనము ప్రస్తుతము ఎదుర్కొను H1N1 అను సూక్ష్మ క్రిమి సున్నితత్వమునకు ఉదాహరణ అని నా వైద్యమిత్రులనుండి తెలుసుకొంటిని. చర్మముపై ఏర్పడు దద్దుర్లు, పగుళ్లు, ఆస్తమా, జలుబు, ఆహారము మరియు వాతావరణము వికటించుటవలన కలుగు అస్వస్థలు ప్రస్తుత కాలములో మితిమీరినవి. నాణ్యత గల వస్తువులు మరియు తగు జాగ్రత్తల యొక్క ప్రాముఖ్యత మనము విస్మరించలేము. మనతో మనము సున్నితముగా వ్యవహరించుటకు మనకు మార్గదర్శకత్వము చేయబడుచున్నది.

6. ఈ శూన్యములో ఉండుటవలన కొన్ని సమయములలో ఒంటరితనము అనిపించును. ఇది మనలో నిరాశ, అసంతృప్తి, అసహనము, విసుగు కలగజేసి కొన్ని సమయములలో తిరుగుబాటు చేయవలెనను భావము దూసుకొని వచ్చును. యిది ఎల్లకాలము వుండదను నమ్మకము కలిగి, ప్రస్తుత కాలములో జీవించుచూ ప్రశాంతముగా యీ సమయము గడుపవలెను. నిశ్శబ్దముగా మెల్లగా గడుచు సమయమును అభినందించుచూ ఆనందించవలెను. ఈ క్రొత్త శక్తికి అలవాటుపడు

విధముగా మనము మలచబడుచున్నాము. దీనివెనుక అనేక అవకాశములు ఒక క్రమములో అమర్చబడుచున్నవి. అవి జరగవలసిన క్రమములో జరగకుండా త్వరగా జరగవలెనని ప్రయత్నించిన, ఒక విందుకు ఒక రోజు ముందుగా వెళ్లువిధముగా నుండును. ఒక విందునకు మనము సిద్ధపడి తలుపు తట్టినప్పుడు అక్కడ మనకు సమాధానమిచ్చుటకు ఎవ్వరూ లేనప్పుడు నిరాశ చెందెదము. మనకు ఆతిధ్యము యిచ్చు వ్యక్తి విందుకు కావలసినవి కొనుగోలు చేయుటకు వెళ్ళినాడు. వారు యింకా సిద్ధముచేయు పనులలో వుండగా మనము విందును తప్పినామని భావించెదము. వాస్తవమునకు మనము ముందుగా వెళ్ళినాము. మనకు ఉద్దేశించిన వ్యక్తులు, పరిసరములు, వస్తువులు త్వరలో వచ్చును. మనకు రాబోవునవి కొద్దికొద్దిగా అనుభవములోనికి వచ్చినవి. ఈ కీలకమైన సమయములో నిరాశకు లోనుకాకుండా అనుకూల భావముతో వుండుట అవసరము. ఏ విషయములలో మనము కృతజ్ఞత మరియు అభినందనీయులమో మనకు మనము గుర్తుచేసుకొనవలెను. మనము దేనిని సాధించగలమో వానిపై దృష్టి పెట్టుటకు ఈ సమయము వినియోగించుకొనవలెను. గురుదేవుల పద్ధతిని సాధన చేయుచూ మనకు లభించు ప్రశాంతత మరియు నిశ్శబ్దతను చివరివరకు ఆనందించవలెను. మనము అనుకున్న పనులన్నీ నెరవేర్చలేనందులకు మనలను మనము నిందించుకొనవలసిన అవసరము లేదు. గురుదేవుల అండతో మనము తప్పక పురోగమించెదము. అయితే అది నెమ్మదిగా జరుగును.

శూన్యములో ముందుకు పోవుట ఘర్షణ లేని అంతరిక్షములో పోవుటవంటిది. అది శూన్యము. మనలను మనము మలుచుకొనగలము గాని దానిని మార్చలేము.

7. శూన్యత్వములో నున్నప్పుడు చాలా సమయము ఒంటరిగానే గడిపెదము. మనము ఒంటరితనముగా గడుపుటకు సమయముకోసము తపించెదము. లేదా పరిస్థితులు మనలను ఒంటరితనము వైపు నెట్టును. ఇది మనకు గల బంధుత్వములపై ప్రభావము చూపవలసిన అవసరము లేదు. మన స్వశక్తులలో గడుపుటను మనము నేర్చుకొనవలెను. మన కదలికలకు మనలను సరిచేసికొని మన ఆలోచనలు మరియు భావములను తెలిసికొనవలెను. ప్రతికూలమైన లేదా మనకంటే నిమ్నస్థితిలోని వారినుండి దూరముగా నుండుట కాదు. మనలో మనము హాయిగా గడుపుతూ మన సహవాసమును మనము మెచ్చుకొనవలెను. మనలను ప్రశాంతముగా నుంచుకొని బయటనుండి వచ్చు ప్రేరణలను నియంత్రించుకొనవలెను. మన పిల్లలు, తల్లిదండ్రులు, భార్య, స్నేహితులు మరియు యితర బంధువుల బంధములలో చిక్కుకొని మనలను మనము కోల్పోకుండా మన అంతర్ దృష్టి ననుసరించి దాని సహాయముతో మనలను మనము నియంత్రించుకొనవలసియున్నది. మనము ఎల్లప్పుడు హడావిడిగా మన పనులలో తలమునకలుగా వున్నచో మనలను సరిచేసుకొనలేము.

8. ఇక్కడ మరల కనుగొనబడిన ప్రాణాహుతి శక్తి వున్నది మరియు దాని భావన పేరుగా నుండును. పనులను యింతక్రితము చేసిన విధముగా యిప్పుడు చేయలేము. ఎందువలననగా ఆవిధముగా చేసినచో పనులు యింక ఎంత మాత్రము జరుగవు. మనము అనుసంధానింపబడు సమయములో వున్నాము. యిది త్వరితముగా జరుగవలెనని కోరవచ్చును కాని దానిని వేగిరపరచలేము. అది అదే. నీలో కలిగిన మార్పులకు నిన్ను నీవు అభినందించుకొనవలెను. మనలో మనము ఆధిపత్యము పొందు నూతన శక్తులు ఆవిర్భవించుచున్నవి. “నీకు నీవు సత్యవంతుడవై వుండుము”. మన మార్గమునకు నియమబద్ధుడవై వుండి మన జీవితములో వున్నతమైన ప్రమాణములకు సంసిద్ధముగా నుండవలెను. మనలను బహిర్గతపరచుకొని సరియైన అమరికలేనివాటిని సరిచేసుకొనవలెను. ఇది మనము పూర్తిచేయు సమయములో మనకు ప్రయోజనకరమైన వాటిని అనుసరించవచ్చును.

మన జీవితములోని అన్నికోణములలోనూ మనలను నడిపించు సద్గురువు కృప మనకు లభించినది. ఆయనను మరియు ఆయన విధానములను ప్రేమించుటయే మనము చేయవలెను.

* * *

(పూజ్య శ్రీ కె.సి.నారాయణగారి బోధయంతి పరస్పరం Vol.10లోని 7వ వ్యాసము Living in Nothingness కి తెలుగు అనువాదము శ్రీ వి. రామం గారు.)

# GITA

**- Pujya Sri Ramchandraji Maharaj**

The simple unassuming character of mind has changed with the march of time and has assumed a colourful disposition, and begun to shed its effect on everything in us, both outer and inner. Whatever, therefore, we take into our thought or action exhibits colourfulness in all its phases. Our excessive attachment to the environment, and surroundings of a similar nature, create in us heaviness and grossness. Subtleness is lost and everything that comes to our view is interpreted in the same light. This not only veils our understanding, but the heart and brain also get affected by it. It was the same tendency of mind which displayed itself through all the writings of men of knowledge and learning. For thorough understanding of things one must have practically attained the state of mind required, before one can come out to explain it to others. The same was the case with our sacred *Gita*. There are numerous commentaries, and more are still being added. Almost everyone attempted it from his level of learning and reason for the people to understand it from the same level of thinking. But though their physical labour in this respect may be appreciable to some extent, the actual purpose is not served at all; and,

to be more frank, the commentaries have made the original text all the more complicated by putting the bare truth under Coverings or misconceptions. In other words we increase our own limitations by adding more and more complexities to it.

Similar is the case with the worship of God who is represented as physically similar to man, with the only difference that he is a superior being and has a bigger sphere in proportion to his bigness. But not taking up that topic at present, I confine myself to the subject proper.

It was in accordance with the need of the time that Lord Krishna revealed the truth depicted in the *Gita* to Arjuna. We must be highly indebted to him for all that he put forth for our benefit, which in course of time has become the guiding light for us all. It was not merely an idle discourse but the actual revelation of the very thing needed for a true pursuit of the Divine path. They relate directly to the various conditions which an *abhyasi* passes through during the course of his march. It related to the practical realisation of those conditions which can be attained through proper *Sadhana*. There may however be elevated souls present in the world today who may be able to give you a glimpse of it, or to create instantly the same state in you by the application of their own inner powers.

Let us here consider how much time Lord Krishna could have possibly required for speaking out the total text of the Gita as we find it today. The armies were standing face to face on the battlefield, and war trumpets were sounding loud, announcing the zero hour for action. How much time was there at the disposal of Lord Krishna to bring Arjuna round to the proper course by preaching a sermon to him? The recitation requires at least a few hours. How could that be possible at that critical moment? Evidently he could not have taken more than a few minutes for it. The fact is that Lord Krishna actually transmitted to Arjuna, within a few minutes, all those mental states necessary for the purpose at the time. Really they were the very conditions which an *abhyasi* passes through during the course of his march. The process brought Arjuna instantly to a higher state of spiritual Consciousness and purged out the feeling of undue attachment from his heart. This can as well be possible today if a personality of that calibre is there. But, as it is too commonly witnessed, people hear and recite Gita for the whole life without taking in the least effect thereof. None has so far ever turned round like Arjuna in spite of hearing the Gita for years together. The reason is that those who recite to others are not capable of transmitting its truth into their hearts, on account of which

no effect is produced upon the hearers. For that purpose it is necessary that the reciter must have a practical approach up to the conditions related therein, and should possess a strong will and the spiritual force necessary for making his voice vibrant so as to carry the effect of the sound right into the hearts of the hearers through the process of transmission. Then alone can its recitation be useful to the hearers.

As for the teachings of the Gita, we are ever being told by teachers and preachers of high rank and reputation that man should never consider himself to be the actual doer of things. But at the same time it is quite evident that mere reading or hearing of it is of no avail unless we take up means to achieve it practically. But we are always in the dark about those means which are necessary for the purpose. Nowhere can the slightest hint to that effect be traced out in all other discourses. The result is that the hearers are wrongly led to the conclusion that only the frequent repetition of the words, `I am not the doer' is all and enough for them. It is in fact an inner state of mind in which the physical actions of the *abhyasi* do not create impressions upon his heart. Consequently, a feeling of being a doer does not arise in him. When impressions are not caused the *sanskaras* are not formed, and con-

sequently chances for *bhoga* do not arise. The formation of *sanskaras* is thus stopped. This is quite essential for those on the spiritual path. This was in fact the actual state which was transmitted into Arjuna, and by the effect of which he at once rose up to that level of higher Consciousness. The oral expression given at the time constituted only seven slokas to offer brief hints to illustrate the condition acquired by Arjuna through transmission.

The state of *atman* described in the Gita is a further clarification of the same point. When one has practically attained that state, he begins to feel the same all through. That is in fact the actual state of Realisation. Great stress is laid in the *Gita* upon *nishkama karma* or desireless action. One may go on saying like that for ever, still it may never crop up within him unless he adopts the means and practices for its achievement. This is in fact a kind of *layavastha* (state of merging) without which the vision of *Virat,* as displayed to Arjuna, could never be possible, though proper capacity and advanced insight on the part of the *abhyasi* are also essential for the purpose. On witnessing the scene of Virat, even Arjuna cried out that he could not bear to see that dreadful sight. The reason was that the Layavastha which had been transmitted into

him related only to the conditions of the *virat desh*, while the scene witnessed by him was the display of the full force of the *brahmanda mandal*, which is far beyond the region of Virat. It was in fact the sphere wherefrom everything comes down to the material plane. The entire plan of the battle of Mahabharat was there in an astral form. It was this vision that Lord Krishna brought to Arjuna's view after pulling him up to that level. Some people may not however feel induced to believe it as it is, and they might have their own reasons for it. But I may assure them that though normally wanting in practical proof, it is quite possible and practicable even today, provided there be a personality of such calibre, and provided the sadhaka too be capable of being lifted up to that level.

The Gita also emphasises the importance of Duty, which constitutes the very basis of the social order of the world. It falls within the scope of Raja Yoga, and it is immensely helpful in bringing about the cessation of *sanskaras*. The state commences when all senses are silenced. Mere saying or hearing is of no avail in this respect. It is only to be practised, and for it a broader heart is required. It is not so easily attainable in a brief span of time. Persistent labour with proper means is essential for it. It is likely that people

may not pay heed to what I say herein; but soon the Reality which has, due to the effect of time, got covered with complexities, shall be unmasked and the people shall begin to realise its true significance. May the time come soon! Amen.

Blind faith has both its advantages and its disadvantages. It may be of immense value where the guide selected happens to be really one of the greatest calibre, and one who has attained the highest approach. But if unfortunately you get yourself attached with one who is not up to the mark, but has caught you by his learned discourses or display of miracles, your blind faith in him will lead you quite the other way to mere delusion and deception. In that case his shortcomings too will remain out of your view, since you have undertaken to follow him blindly. The result will be that you will not be able to attain the goal. It is, therefore, necessary for everyone to think twice, and over again, before reposing his faith in any one. In my opinion when we come across one whom we think to be capable of guiding us on the path, we must first have sufficient association with him to judge how far the tendencies of our mind are being affected by it, i.e. whether they are getting gradually silenced or maintain their usual trend. We must try to understand whether his

association is causing the same effect upon our heart as it finally must. In the present age of degradation such guides or Masters may be rare no doubt, and those having a command over it still rarer. Unrest and disturbance is the predominant feature of the time. For this the modern civilisation too is responsible to a great extent. It now requires a good deal of time and labour to overcome this disorder. It can be removed only through sincere love and devotion to the Divine Master, and this in all respects is the only unfailing instrument for it, and the surest path of success.

***

**I do believe in the theory of *avatars* and Lord Ram Chandra was one of them. He was of immense help during his own regime, but with the advent of Lord Krishna, the regime of Lord Rama was over. It is now the regime of Lord Krishna which is to continue till the next *avatar* comes into the world. This is the phenomenon of Nature which I bring to light for your understanding.**

**-Pujya Babuji Maharaj**

# PRANAHUTI

**- Pujya Sri Ramchandraji Maharaj**

Our *mahatmas* and *sannyasis* have burnt tins of ghee in *havan* without caring for the economic condition of India. They would give offerings in the fire continuously for two or three months throughout the twenty four hours. Whichever *mahatma* wants to elevate himself begins by burning the wealth of India in the *havan* Every year we get such news. I do not know the condition of South India. Probably they do it there also. And those who don't do this entice the public into the mirage of *kundalini* In spite of all this none of our *mahatmas* could yet kindle the fire in the heart of a single person, but have burnt excessively that which could have been useful to their children, and which could have helped the correct formation of heart and brain. By giving *ahuti* of the very *prana*, if Shri Ram Chandra Mission could kindle the fire even in one person, it would be better work than a thousand *yagnas*. If you think over this deeply you will find that you might have kindled this fire in so many hearts, and many a one might be there in whom you can kindle it. And you too were such a person that a simple sentence which I had written on some occasion had affected you so much that the extinguished flame in you got lit up once again, and this

became so bright and intense that the flames began to go out. You have started correctly. The field has got to be prepared, and is being prepared. If the extinguished hearts come before such a heart, and even the warmth has gone out of them, they will still certainly be lit up. The sphere of your work has got to be enlarged.

Here I may assure you that spiritual training for the attainment of higher stages is only possible by the process of Yogic Transmission and by no other means.

Power of transmission is a Yogic attainment of a very high order by which a Yogi can infuse by his own will force the Yogic energy or Godly effulgence within any one and remove anything unwanted in him or detrimental to his spiritual progress.

* * *

**During leisure hours you rest your thought on the `all-pervasiveness of God' and try to remain in that thought so long as you have time. This may serve a double purpose, of constant remembrance and of a happy pastime as well. This is for every one to follow in all seriousness.**

**- Pujya Sri Ramchandraji Maharaj**

# EXPANSE OF HEART

- **Pujya Babuji Maharaj**

'Heart' is such a thing which may be likened to something which is lying hidden at the bottom of a pond, but it is there, definitely. Actually from spiritual point of view, the mere piece of flesh cannot be called the 'heart'. It is the pond in which the 'heart' is lost and its search starts when we feel something missing. It is free from the limits and bonds of that fleshly piece although it is inhabitant in that.

